యక్షగానం

# భాగ్యలక్ష్మి

రచన :
"శ్రీ శ్రీ"

[అవతారిక:—భారతీయ ప్రభుత్వంవారు దేశంలో యోగక్షేమాల భోగట్టా తియ్యడాని కొక ప్రత్యేక సంఘాన్ని నియోగించారు. నిక్షేపం లాగ దేశం భాగ్యభోగాలతో తులతూగు తోందని ప్రభుత్వంవారు పసికట్టారు].

రంగం:—భూలోకస్వర్గం — అనగా సిమ్లా శిఖరం భారతీయ ప్రభుత్వం భాగ్యలక్ష్మి వేషంలో పాడుకుంటూ ప్రవేశం. టకోరా; సన్నాయి మేళాల నేపథ్య గానం.

రైతు బ్రతుకే మధురం! అహో
రైతు బ్రతుకే మధురం
పగలూ, రాత్రీ, పాడీ పంటా
రాజ్యమేలే రాజులకన్నా
రైతు బ్రదుకే సులభం! ఆహా
రైతు బ్రదుకే సుభగం

కవర్లకు,
మేలిరకపు అచ్చుపనులకు

శ్రీ రామా అండ్ కో,
(మెడ్రాస్ సిటీ అచ్చు పనివారలు)

- కవర్లు తయారు చేయువారు, అచ్చుపని, బైండింగు పనులు చేయువారు.

16, సుంకురామ చెట్టి వీధి,
జి. టి. మద్రాసు.

(తోహారా)

సాక్షాత్తూ మనదేశం
స్వర్గమే అని మా ఉద్దేశం
పుణ్యభూమి కాదటండీ వేరే
భూకైలాసం ఉన్నాదటండీ!
జరూరుగా తమరొక నివేదిక
తయారుచేసి పారేస్తే చాలిక!
శతసహస్ర భారత నరనారీమణులు
శక్రచాప శబలిత తేజోఘృణులు
చిత్రచిత్ర వర్ణాలతో వీరి పరిస్థితి
చిత్రించండి సముజ్వల సుందరాకృతి

[హిమాలయ పర్వతాలు దిగి సమర్థులైన పరిశీలక సంఘంవారు దయచేస్తారు.]

తురుష్క వేత్ర హస్తుడు—

యోగక్షేమాల భోగట్టా తీశారా?
దేశం నాడిపరీక్ష చేశారా?
చక్కని భాషలో నివేదిక రాశారా?
సమాచారమేదో మానెత్తిని కొట్టండి.
ఆవులూ గేదెలూ దూడలూ దున్నలూ
అహూం బాపతు లెక్కలు కట్టండి
ఫస్టు క్లాసులో యమ్మే ప్యాసయిన
బాబూజీ నొకడ్ని పట్టండి

కట్టలు కట్టలుగా కాగితాల కుప్పలతో
గెజెట్లకి గెజెట్లే నిండుతాయి:

విష్కంభం

అనంతాకాశంనించి అశరీరవాణి
(జంత్ర వాద్యాల సంగీతంతో)
బక్కచిక్కిన దుక్కిటెద్దుల
ప్రాణములు కనుగొనల దాగెను
ఆకసము రక్తాగ్ని కుండము
భూమి నల్లని బొగ్గుకుంపటి
మండుగాడుపు ఎండ వేడికి
మరిగి కాలం భగిల్మన్నది
యముని కారెనుబోతు మెడలో
ఇనుపగంటలు నవ్వినట్టుగ

దిగుడుబావి దిగాలు మన్నది
పైరు పంటలు చావు రన్నవి
ఇంకిపోయిన ఏటి కడుపున
ఇసుక దిబ్బలు గొల్లుమన్నవి
పరమపద సోపానపథమున
పాము నోట్లోపడ్డ రైతూ!
ఎవరికె చేయెత్తి ప్రార్థన?
ఎవరి కర్మల కెవరు కర్తలు
చూడు పడమట సూది బెజ్జపు
మేరకూడా మేఘ మంటదు
ఇంత వర్షపు చినుకుకోసం
చూచి కన్నులు సున్నమైనవి
ఏడు పెందుకు వెర్రి బిడ్డా
ఎవరు నీమొర లాలకింతురు
చచ్చిపోయిన గొడ్డు నడుమున
చచ్చినట్టే నిద్రపోవోయ్!

(విజయ గర్వంతో విర్రవీగుతూ సిమ్లా నగరానికి పరిశోధక సంఘంవారి పునరాగమనం. సింహశాబకాన్ని వెంటబెట్టుకొని వస్తూన్న భరతపుత్రుని వేషంతో. అస్వస్థతగా వున్న భారతదేశం చికిత్స పొందుతున్న సూచనగా నుదుటికి పలాస్త్రీ, మోకాళ్లకి పట్టీలు)

సంఘసభ్యుల సంగీతం:—

తిరిగాము తిరిగాము గోవిందారామ
దేశమంతా మేము గోవిందా
రాజుల్ని చూశాము గోవిందారామ
రైతుల్ని చూశాము గోవిందా
చూశాము చూశాము గోవిందారామ
దేశసౌభాగ్యాన్ని గోవిందా
మాయ రోగాలేవి గోవిందారామ
మచ్చుకైనా లేవు గోవిందా
చావనే మాటైన గోవిందారామ
స్మరియించగా రాదు గోవిందా
శిశుగా ప్రజలెల్ల గోవిందారామ
పసుగా బలిశారు గోవిందా
సకల సంపదలతో గోవిందారామ
తులతూగు తున్నారు గోవిందా.


# ఇండో కమర్షియల్ బ్యాంకి లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: మాయవరం — సెంట్రల్ ఆఫీసు: మద్రాసు

| | |
|---|---|
| అథరైజ్డు క్యాపిటల్ | రు. 25,00,000 |
| ఇస్యూడ్ అండ్ సబ్‌స్క్రైబ్డు క్యాపిటల్ | రు. 21,25,000 |
| పెయిడ్-అప్ క్యాపిటల్ | రు. 18,75,000 |
| నిలవలు | రు. 2,50,000 |
| మొత్తం ఆస్తులు | రు. 2.25 కోట్లు పైగా |

బ్రాంచీలు

| | | | | |
|---|---|---|---|---|
| ఆముదాలవలస | కుంభకోణం | మైలాపూర్ | తాడేపల్లిగూడెం | విజయపురం |
| అనకాపల్లి | మద్రాసు | పాలఘాట్ | తంజావూరు | విరుధ్‌నగర్ |
| చిదంబరం | మధుర | పార్వతిపురం | తిరునల్వేలి | విజయనగరం |
| కంజీవరం | మాంబళం | పుదుకోట | తిరుచినాపల్లి | |
| ఈరోడ్ | మారుతేరు | సాలూరు | ట్రిప్లికేన్ | |
| కారైకుడి | మాయవరం | షియాలీ | వెల్లూరు | |

డైరక్టర్ల బోర్డు

శ్రీ టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, సి. ఐ. యి. (ఛైర్‌మన్)
శ్రీ వి. వెంకట్రామయ్యర్, ఎం ఏ; బి. యల్.
శ్రీ ఆర్. ఎస్. ఏ. శంకరయ్యర్
శ్రీ ఆర్. విశ్వనాథయ్యర్, బి. ఏ. బి. యల్
శ్రీ కే. శివస్వామయ్యర్.
శ్రీ యస్. యన్. యన్. శంకరలింగయ్యర్ (మేనేజింగ్ డైరెక్టర్)

(నాట్యం)

కాపులూ కరణాలు
రాజులూ రెడ్లు
బ్రాహ్మణులు వైశ్యులూ
మాల మాదిగలు
పిండార్లు ఠగ్గులూ
జైనులూ జాట్లు
సర్కారు దయవల్ల గోవిందారామ
చల్లగా వున్నారు గోవిందా
తిని తిరిగి హాయిగా గోవిందారామ
తెగ బలిసి పోయారు గోవిందా
గో'ఓ'వింద !

(ఇండియా ప్రభుత్వం తెల్ల శాటిన్ రెక్కలతో ఎగిరివచ్చి అమెరికన్ గోల్డు తంబురా మీటుతూ స్వస్తివాచకం—)

ప్రజ లేకగ్రీవమ్ముగ పంచభక్ష్యరసాన్నములు
పర్వత శిఖరాగ్రమ్ముల
ప్రశాంతముగ పవ్వళించి
ఆరగించుదృశ్యమ్మును అక్షి పేయమగునట్లుగ
చూచుచుంటకంటె వేరె
సుఖమున్నదె శుభమున్నదె?
పరిశోధక సంఘసభ్య
పావనమూర్తులరు జయము
ఫలియించెను మీరు పడిన
పరిశ్రమము ధన్యులోహో

కిరాయి మేళం—బాకాలూదుతూ:—

గొప్ప గొప్ప కామందులపై
వారి బంధుమిత్రాదులపై
భగవంతుని కరుణారసామృతం
ప్రవహించక తప్పదు మరి
వానలూ వరదలూ వచ్చినా
కరువూ కాటకం కలరా వచ్చినా
పేదవాళ్ల సొమ్మేం బోయింది
ఆదమరిచి నిద్రపోతే సరి
పేదవాళ్లు సుఖంగానే వున్నారని
భాగ్యవంతులు నిర్ణయించేశారు
గొప్పగొప్ప వారందరికీ జయం
వారి చుట్టూ తిరిగే వారందరికీ జయం
పేదవాళ్లకెందుకూ భయం ?
ప్రాణమున్నన్నాళ్లూ బతుకుతారు నయం !

(Rudyard Kipling రాసిన The Masque of Plenty కి ఏడాది క్రితం నేను చేసిన యథాశక్తి తర్జుమా).

## తలుపు వెనక బూజు



వెంకీ, ఆ చీపురు ఇలాగ తీసుకురా



...ఈ తలుపు వెనకా...



...ఈ తలుపు వెనకా...



...ఎంత బూజువుందో చూడూ?